బాలినేనికి స్వాగతం పలికిన గుంటక

విశాలాంధ్ర-వెలిగండ్ల : మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి కనిగిరికి వచ్చిన క్రమంలో ప్రకాశం జిల్లా జడ్పిటీసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటీసి గుంటక తిరుపతిరెడ్డి ఆయనను ఒంగోలు బస్టాండ్ నందు కలిసి స్వాగతం పలికారు. అనంతరం అనారోగ్యంతో బాధ పడుతున్న రాజాలాదిరెడ్డిని పరామర్శించారు. ఈ క్రమంలో యాక్సిడెంట్‌కు గురైన ప్రసాద్ రెడ్డిని పరామర్శించారు. వీరి వెంట పలువురు వెలిగండ్ల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

రేషన్ షాపును తనిఖీ చేసిన ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని నాగంబొట్లవారిపాలెం గ్రామంలోని ఒక రేషన్ షాపును శుక్రవారం ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎన్ఫోర్స్‌మెంట్ డీటీ రామానాయుడు రేషన్ షాపును, రికార్డులను, సరుకుల నిల్వలను పరిశీలించారు. బియ్యం, కందిపప్పు, పంచదార, తదితర నిత్యవసరాలు పంపిణీ, నిల్వలు సక్రమంగా ఉన్నట్లు గుర్తించి రేషన్ షాపు నిర్వహణ పట్ల తమ సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రతిపక్ష నేత డీలర్‌గా ఉన్న షాపుపై 12వసారి ఎంఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్‌మెంట్ డిటీ రామానాయుడు, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, రేషన్ షాప్ డీలర్ పిన్నిక రమేష్ పాల్గొన్నారు.

నేడు పుల్లలచెరువులో గడప గడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువులోని సచివాలయం-1 పరిధిలోని బి.సి.కాలనీలో ఈ నెల 10వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు గడప గడపకు కార్యక్రమం జరుగుతుందని ఇన్చార్జ్ ఎంపిడివో మరియదాసు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు.సురేష్ హాజరౌతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తప్పక హాజరు కావాలన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, అధికారులకు ఎలాంటి సెలవు లేదని, తప్పక హాజరుకావాలని, వాలంటీర్లకు హాజరు తీసుకోవడం జరుగు తుందని, నూతనంగా ఎన్నికైన వాలంటీర్లను సంబంధిత పీఎస్ హాజరు పరచాలన్నారు.

గర్భిణీలకు భోజన సదుపాయం

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనము కురిచేడు లైన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో భోజన సదుపాయం శుక్రవారం కల్పించడం జరిగింది మన లయన్స్ క్లబ్ సభ్యులు హాజరై సహాయ సహకారాలు అందించారు. కురిచేడు గ్రామానికి చెందిన తిగుళ్ల యోగిరెడ్డి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భోజన సదుపాయం సుమారు 250 మంది గర్భిణీ స్త్రీలకు కల్పించారు స్థానిక ప్రాథమిక వైద్యశాల యందు ప్రతి నెల 9వ తేదీన జరుగు గర్భిణీ స్త్రీలకు బిపి షుగర్ పరీక్షలు నిర్వహిస్తుంటారు. గర్భిణీ స్త్రీలు ఎంతో సుదూర ప్రాంతాల నుండి వస్తూ ఉంటారని వారికి మధ్యాహ్న భోజనం ఇబ్బందులు పడుతున్నట్లు లయన్స్ క్లబ్ వారు గుర్తించి వారికి ప్రతి నెల దాతల సహాయముతో భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సుధారాణి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జేబీ రామారావు ఇందూరి వెంకట నర్సిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని దాసరిపల్లి గ్రామంలో గాయం వారి వివాహ వేడుకల్లో మరియు దాసరిపల్లి గ్రామంలో జడ్డువారి వివాహ వేడుకల్లో మరియు గొల్లపల్లి గ్రామంలో పగడాల వారి వివాహ వేడుకల్లో మరియు దొడ్డి చింతలలో పగడాల వారి వివాహ వేడుకల్లో టీటీడీ పాలక మండలి సభ్యులు, ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన పెళ్లి కుమార్తెలను, పెళ్లి కుమారుడును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిచ్చిరెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు, ఆదినారాయణ, గురు ప్రసాద్, ఎంపీటీసీ రాజు మరియు తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ మంజూరు హర్షణీయం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని దోర్నాల మండలంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ శాంక్షన్ చేయడం జరిగింది. గత మూడు సంవత్సరాలు దాటుతున్నా పనులు నత్తనడకన సాగుతున్నాయని దోర్నాల మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి వారి బృందం శుక్రవారం నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి పనులను పరిశీలిచారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ,బీజేపీ ప్రభుత్వం వెనకబడ్డ ప్రాంతం అత్యధిక జనాలు అడివిలో బతుకుతున్న చెంచు గిరిజనుల కోసం మోడీ, ఎంతో చిత్తశుద్ధితో వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, ఆసుపత్రికి, శాంక్షన్ చేస్తే హాస్పటల్ కాంట్రాక్టర్లు పనిని నత్త నడకతో నడిపిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇందులో పాల్గొన్నవారు స్టేట్ కౌన్సిల్ నెంబర్ బొచ్చు మల్లారెడ్డి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అంబటి అల్లురెడ్డి, కాశీ నాయక్ పాల్గొన్నారు.

రీ సర్వే వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో 17 గ్రామాల్లో జరుగుతున్న భూముల రి సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలని రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ టి రవి కాంత్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రీసెర్వేపై వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రీ సర్వే చేసే ముందు రోజు రైతులకు సమాచారం అందజేయాలన్నారు. రికార్డులు ఆధారంగా ఆన్లైన్ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. సర్వే అనంతరం ప్రతి రైతుకు 92 నోటీసు జారీ చేయాలన్నారు. తద్వారా రైతులకు సర్వే చేసిన పూర్తి సమాచారం చేరవేయలన్నారు. ఏమైనా అవకతవలు ఉంటే వారికి తెలియజేసి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి, సీనియర్ అసిస్టెంట్, పి శేషగిరిరావు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

దూకుడు పెంచిన వైసీపీ

- ఎన్నికల ప్రచారానికి మించి 'గడప గడపకు'
- ముందస్తు ఎన్నికలకు సన్నద్ధం దిశగా అడుగులు
- ఏ చిన్న కార్యక్రమాన్ని వదలని నాయకులు
- నిత్యం వార్తల్లో ఉండేలా చర్యలు
- అందుకు ధీటుగానే ప్రతిపక్షాలు

విశాలాంధ్ర-ఒంగోలు : నాయకులు ఇంటింటిబాట పట్టారు. ఇప్పటి వరకు కేవలం విజయవాడ, హైదరాబాద్‌లకే పరిమితమైన ప్రజాప్రతినిధులు ఏదోక పేరుతో ప్రజల మధ్యన ఉండేందుకు, ప్రజల మన్ననలు పొందేందుకు పరితపిస్తున్నారు. అధికారంలో ఉన్న వైసీపీ ముందస్తు ఎన్నికలు రావు, పూర్తికాలం ప్రభుతాన్ని నడుపుతాం, ఎమ్మెల్యేలు, మంత్రులు పూర్తి స్థాయిలో ప్రజల మధ్యన ఉండండి అంటూ ఒకవైపు ముఖ్యమంత్రి జగన్ మాటలు చెప్తున్నా, చేతలు మాత్రం అందుకు విరుద్ధంగా సాగుతున్నాయి. ప్రతిపక్షాలకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా ముందస్తు ఎన్నికలకు అన్ని అస్త్రాలను సన్నద్ధం చేసుకునే పనిలో అధికార పార్టీ ఉంది. మొదటి విడత గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో కేవలం పార్టీ కార్యకర్తల గడపలకే పరిమితమైన ప్రజాప్రతినిధులు, ఇన్ చార్జ్‌లు ఇప్పుడు రెండవ విడతలో ముమ్మరంగా అందరి ఇళ్లు తిరుగతూ అన్ని సమస్యలూ తామే తీరుస్తామని హామీలు ఇస్తున్నారు.

అన్నికార్యక్రమాలకు హాజరు

గతంలో కేవలం అతి కొద్ది ముఖ్యమైన కార్యక్రమాలకే పరిమితమైన ప్రజాప్రతినిధులు ఇప్పుడు కార్యకర్తలు ఏ చిన్న కార్యక్రమం ఉందని పిలిచినా వెంటనే నాయకులు వాలిపోతున్నారు. ఎక్కువ సమయం ప్రజల మధ్య గడిపేందుకు ఇష్టపడుతున్నారు. ఈ పాటికే జిల్లాలోని తెలుగు దేశం పార్టీకి చెందిన ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్, కనిగిరి మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరశింహారెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, కొండపి ఎమ్మెల్యే స్వామిలు ప్రతి చిన్న కార్యక్రమాన్ని వదిలిపెట్టకుండా పిలిచిన ప్రతి ఒక్కరి ఇంటికి పోవటం, ఎవరైన చనిపోతే వారిని పరామర్శించటం లతో పాటుగా బాదుడే, బాదుడు కార్య క్రమం, ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావటమే కాకుండా నిత్యం ప్రజల మధ్య ఉన్నారు. ఇప్పటి వరకు ప్రజల గురించి పట్టించుకోని అవధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రస్తుతం బిజీగా మారారు. గతంలో విజయవాడ, హైదరాబాద్‌లకే పరిమితమై కేవలం నెలకో, రెండునెలలకో ఒంగోలు వచ్చే ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి ఇటీవల కాలంలో ఎక్కువ భాగం ఒంగోలులో ఏదోక కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల మధ్యనే ఉండటం ప్రారంభించారు. ప్రతి చిన్న కార్యక్రమానికి హాజరవుతున్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం తానే అన్నతీరుగా ప్రకటనలు చేస్తున్నారు. చివరకు టీ పాయింట్‌లను ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నారు. ప్రతి సామాజిక వర్గాన్ని దగ్గర చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు ప్రజలకు చేసింది తక్కువైనా, మాటలు మాత్రం చాలా ఎక్కువ చేశాను అనే తీరుగా మాట్లాడుతుంటారు. నియోజక వర్గంలో తాను చేసిన పనులు చెప్పకుండా ముఖ్యమంత్రి బటన్ నొక్కుడు ద్వారా ఇంత మంది లబ్ధిపొందారు, ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధం అంటూ సవాళ్లు చేయటమే రాజకీయంగా ఆయన తీరు మారింది.మొదటి విడత గడపగడపకు కార్యక్రమంలో కేవలం కార్యకర్తల ఇళ్లకే పరిమితమైన టిజెఆర్, రెండవ విడత కార్యక్రమంలో మాత్రం ప్రతి రోజు నియోజక వర్గంలో ఏదోక గ్రామంలో పర్యటిస్తూ నిత్యం వార్తలలో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముందస్తున్న ఎన్నికలకు కావాల్సిన అన్ని రకాల ఆయుధాలను సంసిద్ధం చేసుకుంటున్నారు. కొండపి నియోజక వర్గ వైసీపీ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్‌బాబు గతంలో ఇన్‌చార్జ్‌గా చేసి ఎమ్మెల్యే సీటు దక్కక భంగపడ్డారు.అంతే కాదు నియోజక వర్గంలో పార్టీలో గ్రూపులకు కేంద్రబిందువుగా మారుతున్నారనే ఆరోపణలతో ఒకసారి పార్టీ నుండి సస్పెండ్ కూడా అయ్యారు. ఆతర్వాత బాలినేని పంచన చేరి తిరిగి పార్టీలోకి వచ్చారు. తిరిగి నియోజక వర్గం ఇన్‌చార్జ్ బాధ్యతలు చేపట్టిన అశోక్‌బాబు ఈ సారయినా టిక్కెట్టు దక్కించుకోవాలనే లక్ష్యంతో గడపగడపకు కార్యక్రమంలో ముమ్మరంగా తిరగటమే కాకుండా నియోజక వర్గంలో ఘర్షణ వాతావరణానికి కేంద్రబిందువుగా మారుతూ నిత్యం వార్తలలో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎమ్మెల్యే స్వామిపై అవినీతి ఆరోపణలను తమ ప్రభుత్వం ద్వారా నిలదీయాల్సింది పోయి తానే స్వయంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని ఎమ్మెల్యే ఇంటిని కార్యకర్తలతో ముట్టడించారు. ఈ కార్యక్రమంలో చివరకు ఎమ్మెల్యే స్వామిపై ప్రజలలో సానుభూతి పెరగటంతో ఇప్పుడు తలపట్టుకుని కూర్చున్నారు. ఇక్కడే కాదు కినిగిరిలో ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్‌యాదవ్, గిద్దలూరులో అన్నా రాంబాబు, దర్శిలో మద్దిశెట్టి వేణుగోపాల్, మార్కాపురంలో నాగార్జున రెడ్డి, యర్రగొండపాలెంలో మంత్రి సురేష్ ఇటీవల కాలంలో తొక్కని గడపలేదంటే అతిశయోక్తి లేదు.

బీజేపీ సైతం

చివరకు బిజెపి సైతం తాము తక్కువ కాదు అన్న తీరుగా జిల్లా కేంద్రమైన ఒంగోలులో ప్రచారాలకు దూకుడు పెంచింది. ఒంగోలు నియోజక వర్గం బిజెపి కన్వీనర్ యోగయ్యయాదవ్ ప్రతి ఇంటికి తిరుగుతూ వారి సమస్యలను అడుగుతున్నారు.

ముందస్తుకు సంకేతాలా..

అధికార పార్టీ ప్రచార దూకుడు చూస్తుంటే ప్రభుత్వం ముందస్తున్నకు సన్నద్ధం అవుతున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటి నుండి తమ ఎన్నికల అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నట్లుగా కనిపిస్తుంది. ప్రతిపక్షాలు తస్మాత్ జాగ్రత్త...

రక్షణసువార్త ద్వారా ప్రజలను రక్షించాలి

చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అడ్వైజర్ డీపీ యేసయ్య

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సిలువ శ్రమలను అనుభవించి మరణించి సమాధిచేయబడి పునరుద్దారుడైన ఏసుక్రీస్తు దేవుని కుమారుడని ప్రకటిస్తూ దేవుని శక్తిగల రక్షణ సువార్తను ప్రజలకు అందిస్తూ ఆధ్యాత్మికముగా ప్రజలను రక్షించాల్సిన బాధ్యత సువార్తికుల పైన ఉందని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అడ్వైజర్ డిపి యేసయ్య అన్నారు. పెద్దదోర్నాల మండలం ఎడవల్లి గ్రామంలో శుక్రవారం మండల క్రిస్టియన్ ఇవాంజెలిస్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పాస్టర్ల సంఘం మండల అధ్యక్షుడు తంగిరాల యాకోబు, గౌరవ అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాస్, కార్యదర్శి దర్శనం యోహాన్ పర్యవేక్షణలో సువార్తికుల సదస్సు ఘనముగా జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అడ్వైజర్ డిపి ఏసయ్య మాట్లాడుతూ ప్రజలు దేవుని ఎరిగి ఉన్నారు కానీ లోక సంబంధమైన విషయాలలో బిజీ అయి ఉండి, దేవుణ్ణి మహిమ పరచడం లేదన్నారు. యేసయ్యలోకముకు రాబోయే దేవుని ప్రవక్తని యూదులు సాక్ష్యం చెప్పారు. యేసయ్య ను సిలువ వేసిన వారు కూడా ఈయన నిజముగా దేవుని కుమారుడని సాక్ష్యం ఇచ్చారు. దురాత్మలు ఈయన నిజముగా దేవుని పరిశుద్ధుడని సాక్ష్యం పలికారు. కానీ మానవుడు మాత్రం దేవుని ఎరిగి మహిమ పరచలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానవుడు ఆపద కాలములో మినహా తన దిన చర్యలో భాగంగా దేవుణ్ణి మహిమ పరచడం లేదన్నారు. కనుక ప్రజలకు రక్షణ సువార్తను అందించి సమాజంలో వారిని ఆధ్యాత్మికత లో పెంచే బాధ్యత సువార్తికులదేనని అన్నారు. ఈ సదస్సులో ఇవాంజెలిస్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ నాయకులు దొండపాటి యేసయ్య, ఊదరడేవిడ్, డియోబు, వై ఆశీర్వాదం, ఎలకపాటి.ఇమ్మానియేల్, తంగిరాల.సురేష్, సుండిపెంట ఇస్రాయిల్, అబ్రహంనాయక్, గౌతమ్. చిన్నఎల్లయ్య, ఊధర.ఏసేబు, తదితరులు పాల్గొన్నారు.

పలకల పరిశ్రమకు పూర్వ వైభవం

జిల్లా వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టి.బాల సుబ్బారావు

విశాలాంధ్ర-మార్కాపురం : జాతీయంగా, అంతర్జాతీయంగా గతంలో ఎంతో గుర్తింపు పొందిన పలకల పరిశ్రమ నేడు సంక్షోభంలో కూరుకుపోయిందని, కావున ఈ పరిశ్రమకు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని ప్రకాశం జిల్లా వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు తడికమళ్ళ బాల సుబ్బారావు వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు వై.విజయ సాయి రెడ్డిని కోరారు. వైసీపీ అనుబంధ విభాగాల కమిటీ ప్రతినిధుల సమావేశం శుక్రవారం విజయవాడలో జరిగింది. బాల సుబ్బారావు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశానికే ఒకప్పుడూ తలమానికంగా వుంటు కొన్ని వేల మంది కార్మికులకు ఉపాధి కల్పించడమే గాక అంతర్జాతీయ మారకాన్ని ఆర్జించిన చరిత్ర ఈ పరిశ్రమకు ఉందని ఆయన గుర్తు చేశారు. అంతటి ఘన చరత్ర కలిగిన పలకల పరిశ్రమ నేడు అనేక సవాళ్లను, సంక్షోభాలను ఎదుర్కొంటూ వుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక దశాబ్దాలుగా పలకల పరిశ్రమ కేంద్రంగా వర్ధిల్లిన ఇండస్ట్రియల్ ఎస్టేట్ 1992 నుండి 20 సంవత్సరాల పాటు డిజైన్ స్లెట్స్ పరిశ్రమగా రాణించిందని అన్నారు. అనంతరం అక్కడ నుండి గత 15 సంవత్సరాలుగా ఈ పరిశ్రమ మరింత సంక్షోభంలోకి కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మార్కాపురం నియోజకవర్గంలో ఆర్యవైశ్యులు దాదాపుగా 18 వేలమంది ఉన్నారని ఆయన గుర్తు చేశారు. పలకల పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఈ రంగం పూర్వ వైభవం సాధించే విధంగా వైసిపి ప్రభుత్వం చేయూత నిస్తే ఆర్యవైశ్యులు వైసీపీకి అండదండలు అందిస్తూ ఉంటారని ఆయన అన్నారు. కావున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పలకల పరిశ్రమకు అధిక నిధులు కేటాయించాలని జిల్లా వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టి బాల సుబ్బారావు కోరారు. ఈ సమావేశం ఆనంతరం బాల సుబ్బారావు వైసిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు విజయ సాయిరెడ్డికి పూల మొక్కను అందజేసి శాలువ కప్పి సన్మానించారు.

పచ్చి రొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

- జడ్పీటీసీ సభ్యుడు అక్కి దాసరి ఏడుకొండలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ప్రభుత్వం 50% సబ్సిడీపై అందజేస్తున్న పచ్చిరొట్ట పంట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు అక్కి దాసరి ఏడుకొండలు అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన కొనకనమిట్లలోని రైతు భరోసా కేంద్రంలో జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో రైతులకు పచ్చిరొట్ట పంట విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడారు. వ్యవసాయ అధికారి కె ప్రసన్న రంగ లక్ష్మి మాట్లాడుతూ పచ్చిరొట్ట పంట విత్తనాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె పంట విత్తనాలను పంపిణీ చేస్తున్నామన్నారు జీలుగులు క్వింటాళ్లు 79 00 కాగా 50 శాతం సబ్సిడీ పోను 3950 చెల్లించాల్సి ఉంటుందని జనుములు పిల్లి పెసర్లు క్వింటా7760 కాగా సబ్సిడీ పోను 3880 లు చెల్లించి బుక్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రవితేజరెడ్డి రైతులు పాల్గొన్నారు.

బాలినేనికి ఘన స్వాగతం పలికిన దారపనేని

విశాలాంధ్ర-కనిగిరి : ప్రకాశం జిల్లా వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డి శుక్రవారం కనిగిరి వచ్చిన సందర్భముగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ స్వాగతం పలికి, దుశ్శాలువాతో సన్మానించారు. కనిగిరి మాజీ జెడ్పిటిసి, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సరిత ప్రసాద్‌రెడ్డి (బన్నీ) మోకాలికి శస్త్ర చికిత్స చేసుకున్న సందర్భంగా పరామర్శించడానికి కనిగిరి వచ్చిన బాలినేనికి పలువురు ప్రముఖులు బన్నీ నివాసంలో ఘన స్వాగతం పలికారు. కనిగిరి శాసనసభ్యులు బొర్రా మధుసూదన్ యాదవ్, కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎస్ మోహన్‌రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పులి శాంతి, హెచ్‌ఎం పాడు జడ్పీటీసీ దద్దాల నారాయణ, వెలిగండ్ల జడ్పిటిసి జి తిరుపతిరెడ్డి, పిసి పల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సింగిల్ విండో చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు లింకన్, పలువురు సర్పంచులు వైసీపీ నాయకులు బాలినేనిని ఘనంగా సన్మానించారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

రికార్డులు పరిశీలిస్తున్న డీఈ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని గ్రామాలలో జగనన్న గృహ నిర్మాణాల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ నిరీక్షణరావు అన్నారు. స్థానిక హౌసింగ్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పేదల ఇళ్ల నిర్మాణాలు మొదలుపెట్టిన వారు పూర్తి చేయాలని అన్నారు అందులో భాగంగా నవరత్నాల పేదల ఇళ్ల పథకం కింద190 ఇల్లు పూర్తి చేశారని, 25 ఇల్లు స్లాబు లెవెల్ వేశారని, 37 స్లాబు లెవల్ కు వచ్చాయని, 71 ఇల్లు బేస్ మట్టం పూర్తి చేశారని, 205 ఇల్లు పునాదులు నిర్మించారని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం ద్వారా 22 ఇళ్లు పూర్తి చేశారని, 49 ఇల్లు స్లాబులు వేశారని,25 ఇల్లు రూపు లెవెల్‌లో ఉన్నాయని, 50 ఇల్లు బేస్ మట్టం వేశారని, 35 ఇల్లు పునాదుల నిర్మాణంలో ఉన్నాయని, 652 ఇల్లు మొదలు పెట్టె వారికి ముందుగా 40 వేల రూపాయలు అడ్వాన్స్ ఇవ్వడం జరుగుతుందని, గోడల నిర్మాణానికి 70 వేలు మరుగుదొడ్డికి 10 వేలు, 100 బస్తాలు సిమెంటు, మొత్తం 1,80,000 ఇవ్వడం జరుగుతుందన ఆయన తెలిపారు. సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ హనుమంతరావు పాల్గొన్నారు.

పాలేటి గంగమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద అలవలపాడు పంచాయతీ పరిధిలోని వెంగలాపురం గ్రామ సమీపంలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన భగీరథ పాలేటి గంగమ్మతల్లిని శుక్రవారం స్థానిక శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పాలేటి గంగమ్మ గుడి ఎదుట నూతనంగా స్థాపించిన కాటమరాజు విగ్రహం దగ్గర నిర్వహించిన నెలపొంగళ్ళు కార్యక్రమంలో పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం బుర్రా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని గత నాలుగు సంవత్సరాల మాదిరిగానే ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు పడి అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రార్థించినట్లు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే బుర్రా వెంట మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

దళిత ఆదివాసి మహిళలకు ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-కురిచేడు : మండలములోని అలవలపాడు గ్రామంలో దళిత ఆదివాసి మహిళలకు సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సును ప్రకాశం జిల్లా దళిత బహుజన రిసోర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం దర్శి కోఆర్డినేటర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి శివలింగమ్మ మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ నాగ మూర్తి పీహెచ్వో రత్నకుమారి అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు ముందుగా పంచాయతీ కార్యదర్శి శివలింగమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆసరా శ్రీనిధి వంటి పథకాలు చేయూత చేదోడు అమ్మ ఒడి విద్యా దీవన విద్యా వసతి పథకాలను ఉపయోగించుకోవాలని చిరు వ్యాపారులు చిన్నచిన్న యూనిట్లుగా పెట్టుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కుటుంబములో ఉన్న ఆర్థిక ఇబ్బందులను తొలగించుకోవచ్చు అని శ్రీనిధి ద్వారా ప్రతి ఒక్కరూ 50 వేల రుణాలు పొంది గేదెలను గొర్రెలను కొనుగోలు చేయవచ్చునని మినీ ఫ్లోర్ మిల్లులు మినీ ట్రాక్టర్లు ఐస్ క్రీమ్ బండ్లు అలాంటివి ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు వెల్ఫేర్ అసిస్టెంట్ నాగమణి మాట్లాడుతూ 45 సంవత్సరాలు పైబడిన మహిళలు వై ఎస్ ఆర్ చేయూతకు అర్జీ పెట్టుకోవాలని అలాగే ఇంటిలోను తీసుకోవచ్చని పిల్లల చదువుకుంటే విద్యా దీవెన వసతి దీవెన అమ్మబడి లాంటి పథకాలు పొందవచ్చునని ఎవరైనా పెన్షన్కు అర్హులు అయితే వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రేషన్ కార్డు ఆధార్ కార్డు లేని వారు హౌస్ వర్డ్ మ్యాపింగులో చేయించు కోవాలని బీమా పథకాన్ని పెట్టుకోవాలని స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమంలో మహిళలకు ప్రభుత్వం ఎన్నో విధాలుగా టైలరింగ్ బ్యూటీషన్ మగ్గం వర్క్ అందిస్తుందని తెలిపారు.

అలాగే సిహెచ్ఓ రత్నకుమారి మాట్లాడుతూ మహిళలు అనారోగ్యముగా ఎదుర్కొంటున్న సమస్యలు బాల్య వివాహాలపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో బాల్య వివాహాలు చేస్తే ఎలాంటి రోగాలు వస్తాయో పిల్లలకు తెలియచేసినట్లయితే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని విద్య ద్వారా అభివృద్ధి చెందుతారని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని బాల్య వివాహాలు జరగకుండా చూడాలని అని అన్నారు. అంగనవాడి టీచర్లు గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళ గ్రామ వాలంటీర్లు లక్ష్మణ్ పాల్గొన్నారు.

రాజాల ఆదిరెడ్డిని పరామర్శించిన బాలినేని

విశాలాంధ్ర-కనిగిరి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నుదన్నుగా ఉండి పార్టీ ఉన్నతికి కృషి చేసి రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాజాల ఆదిరెడ్డిని శుక్రవారం మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆదిరెడ్డి కుటుంబానికి వైఎస్ఆర్సిపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ క్రమంలో రాజాల ఆదిరెడ్డి బాలినేని శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు గుంటక తిరుపతిరెడ్డి, దద్దల నారాయణ, వైసిపి నాయకులు ములేగోపాల్ రెడ్డి వీరంరెడ్డి బ్రహ్మ రెడ్డి ఇతర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తిరుగళ్లదిన్నె గ్రామ వాస్తవ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, రమణమ్మ దంపతుల కుమారుడు అశోక్, అదే గ్రామ వాస్తవ్యులు పాడే వెంకట రత్నం, నాగమణి దంపతుల కుమార్తె సుభాషిణిల వివాహ వేడుకలు గురువారం రాత్రి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రముఖ బిల్డర్, సీనియర్ రాజకీయ నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ మల్లె బోయిన గురుబ్రహ్మం, బంధుమిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రైవేటు కార్యక్రమంలో పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని నర్రమారెళ్ళ పంచాయతీ పరిధిలోని సుబ్బక్కపల్లిలో దనేంకుల రమణయ్య కుమార్తె విజయలక్ష్మి వివాహ వేడుకల్లో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొని వధువును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, యారవ ప్రసాద్‌రెడ్డి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్ ఖాజా రంతుల్లా, పువ్వాడ వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్), ఇల్లూరి కోదండరామిరెడ్డి పాల్గొన్నారు.

ఆన్లైన్ పరీక్ష విధానంపై అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరులోని ఆదర్శ పాఠశాలలో ఆన్లైన్ పరీక్ష విధానంపై నేడు శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.పూర్ణ చంద్రరావు తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠ శాలలో 11వ తేదీన ఆరవ తరగతి ప్రవేశాలకు సంబంధించిన పరీక్షలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని హాజరుకావాలని కోరారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-పీసీపల్లి : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై ఏ నాగేశ్వరరావు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే పెద ఇర్లపాడు గ్రామానికి చెందిన పాలూరి చిన్న కొండయ్య అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు స్థానిక ఎస్సై తన సిబ్బందితో దాడులు నిర్వహించగా అక్రమ మద్యం విక్రయం గుట్టు రట్టయింది. అతని వద్ద ఉన్న మద్యం సీసాలను స్వాధీన పరుచుకొని చిన్న కొండయ్యను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలియజేశారు.

వివాహ వేడుకల్లో 'ఉగ్ర'

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని రాళ్లపల్లి గ్రామంలో మోడీ పెద్ద నారాయణ కుమార్తె నందిని వివాహ వేడుకలలో కనిగిరి తెలుగుదేశం ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కర్నాట భాస్కర్ రెడ్డి, యద్దనపూడి సాల్మన్ రాజ్, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మినీగా కాశయ్య, కొండు భాస్కర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు బాలకోటయ్య, దారెడ్డి సుబ్బారెడ్డి, కీసర రమణారెడ్డి, చందా బాలకాశిరెడ్డి, వెన్న రమణారెడ్డి, రామచంద్రయ్య, పలువురు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రసాద్‌రెడ్డిని పరామర్శించిన బాలినేని

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మాజీ జెడ్పిటీసి వైఎం ప్రసాద్‌రెడ్డి ఇటీవల మోకాలి ఆపరేషన్ చేయించుకున్న నేపథ్యంలో శుక్రవారం మాజీమంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య విషయంలో శ్రద్ధ చూపి మోకాలి నొప్పి తగ్గేంతవరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. బాలినేని వాసుతో పాటు ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, చైర్మన్ అబ్దుల్ గఫార్ ఇతర వైసీపీ నాయకులు వైఎం ప్రసాద్‌రెడ్డిని పరామర్శించారు.

వివాహ వేడుకల్లో గంగసాని

విశాలాంధ్ర-పామూరు : మారం రెడ్డి రవిచంద్ర రెడ్డి, పూజిత వివాహ వేడుకలు పివిఆర్ కళ్యాణ మండపంలో వైభవముగా వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర - టంగుటూరు : అత్యధిక రాయితీ ఇస్తూ ప్రభుత్వం అందిస్తున్న పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. వాటర్ షెడ్ డెవలప్మెంట్ కాంపోనెంట్-ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (డబ్ల్యు.డి.సి.-పి.ఎం.కె.ఎస్.వై) పథకంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల (పి.ఎస్.ఐ) నిధులతో రూ.9.2 లక్షల విలువైన వ్యవసాయ సంబంధిత పనిముట్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం టంగుటూరు మండలం కొణిజేడు గ్రామంలో నిర్వహించారు. డ్వామా పి.డి సీనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్తో పాటు మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, కొండపి నియోజకవర్గ వై.సి.పి. ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2021-2022 ఆర్థిక -సంవత్సరానికి ప్రకాశం జిల్లాకు డబ్ల్యు.డి.సి. పి.ఎం.కె.ఎస్. వై-2.0 క్రింద ఎనిమిది ప్రాజెక్టులను మంజూరు చేసిందన్నారు. 8 మండలాలలో మొత్తం 40 గ్రామ పంచాయతీలలో 4 వాటర్ షెడ్ సెంటర్లు మంజూరయ్యాయన్నారు. అందులో టంగుటూరు మండలంలోని కొణిజేడు ప్రాజెక్ట్ క్రింద కొణిజేడు, కందులూరు, మర్లపాడు గ్రామ పంచాయతీలకు వాటర్ షెడ్ ప్రాజెక్ట్ మంజూరు అయినట్లు తెలిపారు. వీటికి అయ్యే ఖర్చును 60:40 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయన్నారు. కొణిజేడు మైక్రో వాటర్ షెడ్కు 1772 హెక్టార్ల భూమికి రూ.389.84 లక్షలు, కందులూరు మైక్రోవాటర్ షెడ్కు 1106 హెకార్ల భూమికి గాను రూ.243.32 లక్షలు, మర్లపాడు మైక్రోవాటర్ షెడ్కు 768 హెక్టార్లకు గాను రూ.173.36 లక్షలు మంజూరయ్యాయని వివరించారు. ఈ డబ్బులను 3 నుంచి 5 సంవత్సరాలలోపు కేటాయింపుల ప్రకారం ఖర్చు చేయవలసి ఉన్నట్లు చెప్పారు. భూగర్భ జలాలు పెరిగేలా, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా అమలవుతున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. రైతులకు అత్యధిక సబ్సిడీపై పనిముట్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఓ.సి.లు అయితే 20 శాతం, ఇతర కులాల వారు అయితే 10 శాతం చొప్పున భరిస్తే మిగతా డబ్బులను రాయితీ ఇస్తూ వారికి అవసరమైన పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ రాయితీలను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ 10-20 శాతం వాటాను కూడా భరించడానికి రైతులు ఇబ్బంది పడితే వారి తరపున తానే ఆ డబ్బులను చెల్లిస్తానని చెప్పారు. కొణిజేడు గ్రామ అభివృద్ధికి అన్ని విధాల పాటుపడతానని భరోసా ఇచ్చారు. గ్రామంలో త్వరలోనే 20 పడకలతో మెగా పి.హెచ్.సి. సచివాలయ భవనాలు నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ భూములు అందుబాటులో లేకపోతే ప్రైవేటు స్థలాలను గుర్తించినా వాటిని కొనుగోలు చేసేందుకు కూడా అవసరమైతే తానే డబ్బులు ఇస్తానని ప్రకటించారు. పది రోజులలో వీటికి శంకుస్థాపన చేసేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. వ్యక్తిగతంగా కొణిజేడు గ్రామస్థులకు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని బాలినేని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

పేద విద్యార్థిని భవ్యకి సూర్య శ్రీ ట్రస్ట్ ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో ఒంగోలు సూర్య శ్రీ ట్రస్ట్ కార్యాలయం నందు పేద విద్యార్థిని వరబాపని భవ్యకు ఉన్నత చదువులకుఫీజు నిమిత్తం కమ్యూనిటీ అసిస్టెన్స్ గ్రూప్ సింగపూర్ నుంచి కోనాల కాశీకృష్ణ సహకారంతో 20 వేలు రూపాయల ఆర్థిక సహాయంను ట్రస్ట్ చైర్ పర్సన్ షహనాజ్ ట్రస్ట్ గౌరవ సభ్యులు మండవ సుబ్బారావు ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ చదువు పేదరికానికి అడ్డు రాకూడదని పేదరికంతో చదువుకోవటానికి ఇబ్బంది పడుతున్న భవ్యకి మానవత్వంతో సూర్యశ్రీ ట్రస్టు ద్వారా సహాయం చేయటం జరిగిందని, బాగా చదువుతున్న నిజమైన పేద విద్యార్థులు మా ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాషను సంప్రదిస్తే సహాయం చేయటం జరుగుతుంది అని అన్నారు. ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్ బాషా మాట్లాడుతూ భవ్య ఇంటర్మీడియట్లో కాలేజీ ఫస్ట్ వచ్చిందని ఈ అమ్మాయి ఉన్నత చదువులకు ట్రస్టు అండగా ఉంటుందని తెలిపారు.

బాలినేని శ్రీనివాసరెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే బుర్ర

బాలినేని శ్రీనివాస్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి శుక్రవారం ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ మరియు వైసీపీ శ్రేణులు కనిగిరి చెక్ పోస్ట్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మాజీ జెడ్పిటీసి వైఎం ప్రసాద్‌రెడ్డిని పరామర్శించడానికి కనిగిరికి వచ్చారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే బుర్ర, చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, పెరుగు మురళీకృష్ణ, సంగు సుబ్బారెడ్డి ఇతర వైసీపీ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నారాయణ,ఓకే రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పెరుగు మురళి, బొర్రా రెడ్డి, జిల్లా రైతు సంఘ అధ్యక్షులు మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, ఎక్స్, కో ఆప్షన్ సభ్యులు అబ్రహం లింకన్, వైసీపీ మండల కన్వీనర్ సంగు సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, రాజీవ్, రామానబోయిన శ్రీనివాసులు, గుడిపాడు సర్పంచ్ నాగేంద్ర రెడ్డి,, మహేష్, యూత్ నాయకులు డాక్టర్ రసూల్, ఎక్కంటి శ్రీనివాసులురెడ్డి, భవనం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ మండాది కృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండ్యాల కృష్ణ బాబుపై కేసు నమోదు

విశాలాంధ్ర-పొన్నలూరు : నెల్లూరు జిల్లాలో కందుకూరు సమీపంలో వలేటివారిపాలెం మండలంలో బడేవారిపాలెం గ్రామానికి చెందిన పెండ్యాల కృష్ణ బాబు తండ్రి పేరు బుచ్చయ్య అనే వ్యక్తి ఓ మహిళ జీవితంతో ఆటలాడుతున్నాడు. కొత్త కొత్త నెంబర్లతో ఫోన్ చేస్తూ మహిళకు మాయమాటలు చెప్పి వశపరుచుకొని బ్లాక్ మెయిల్ చేస్తూ శారీరక సుఖాలు పొందుతూ, అసభ్యకర ఫోటోలు తీసుకొని అందరికీ చూపిస్తూ, చంపేస్తాను అని చెప్పి భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంటున్నాడు. అభంశుభం తెలియని ఆ అమాయకపు మహిళ జీవితంతో ఆడుకొని చివరికి ఆ మహిళ సూసైడ్ చేసుకునే విధంగా తీసుకొని వచ్చాడు. 18-05-2023న మోసపోయిన మహిళ పొన్నలూరు మండలంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆరోజు ఎస్ఐ అతనిని పిలిపించి విచారించి మందలించి బైండోవర్ కేసు నమోదు చేయడం జరిగింది. అంతటితో అతను ఆగకుండా మద్యం సేవించి ఆ మహిళ ఊరు వెళ్లి ఆ మహిళ గురించి అసభ్యకరంగా మాట్లాడుతూ బూతులు తిడుతూ, అక్రమ సంబంధం పెట్టుకోవాలి అని బెదిరించడం జరిగింది. వెంటనే ఎస్ఐ రెస్పాండ్ అయ్యి పెంట్యాల కృష్ణ బాబుపై 354డి,506,509, ఐపీసీ క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. అంతటితో ఆగకుండా కృష్ణబాబు గతంలో ఆ మహిళతో మాట్లాడిన మాటలను ఆ మహిళా సమీప బంధువులందరికీ ఫార్వర్డ్ చేయడం జరిగింది. అది తెలుసుకున్న ఆ మహిళ మనస్థాపానికి గురై నా చావుకి కారణం బడేవారిపాలెం గ్రామానికి చెందిన పెండ్యాల కృష్ణ బాబు" అని లెటర్ రాసి సూసైడ్ చేసుకోవడం జరిగింది. ప్రస్తుతం ఆ మహిళ కందుకూరులో ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొంది క్షేమంగా ఇంటికి వెళ్లడం జరిగింది. వెంటనే పొన్నలూరు ఎస్సై డి రాజారావు కృష్ణ బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది.

ఐసీఐసీఐ కొలువులకు విశేష స్పందన

52 మంది ఎంపిక

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో బుధవారం ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంకు కొలువుల భర్తీ కోసం టి.వి.యస్ ట్రైనింగ్ అండ్ సర్వీసెస్ సంస్థ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు పశ్చిమ ప్రకాశం నలుమూలల నుండి విశేష స్పందన లభించిందనీ కంభం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం, ఒంగోలు వంటి పలు ప్రాంతాల నుండి 337 మంది ఆశావహులు రిజిస్ట్రేషన్ చేసుకోగా 210 మంది హాజరైనారని సాయంత్రం వరకు జరిగిన మూడంచెల వడపోత ప్రక్రియలో 52 మందిని నియామక సంస్థ వారు ఎంపిక చేశారని ఇన్చార్జి ప్రిన్సిపల్ కె.వి.యస్.ఆర్ పవన్ కుమార్ తెలిపారు. కళాశాల శిక్షణ మరియు ప్రాంగణ నియామకాల విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రక్రియలో టి.వి.యస్ ట్రైనింగ్ అండ్ సర్వీసెస్ సంస్థకు చెందిన మానవ వనరుల ఎంపిక నిపుణులు బి.ఆర్ కిరణ్ హాజరై పూర్తి అంతర్జాల ఆధారితంగా వ్రాత పరీక్ష, నైపుణ్యాల పరీక్ష మరియు మౌలిక పరీక్షల ద్వారా తుది జాబితా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కె.వి.యస్.ఆర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం కాలంలో యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని కాగా ఎంపికలో నైపుణ్యాల కొరత తీవ్రంగా ప్రభావం చూపుతుందని విద్యార్థులు డిగ్రీ ప్రారంభం నుండే జీవిత లక్ష్యాలు అక్షయించుకొని వాటి సాధనకు కావలసిన సత్తాను అందిపుచ్చుకోవాలని అలాగే ఉపాధిరంగంలో ప్రైవేటు భాగస్వామ్యానిదే అగ్రస్థానమని ఇందులో నైపుణ్యాలతో పాటు ప్రజాసేవలకు ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుందని ఆశావహులు నైపుణ్యాలతోపాటు సహనాన్ని, సేవా భావాన్ని పెంపొందించుకుంటే అధిక వేతనాలు వరిస్తాయని తెలిపారు. సంస్థ హెచ్ ఆర్ బి.ఆర్ కిరణ్ మాట్లాడుతూ ఎంపికైన వారికి 21 రోజుల పాటు అంతర్జాలం ద్వారా బ్యాంగ్ కార్యకలపాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణ పూర్తి అయిన వెంటనే ఐ.సి.ఐ.సి.ఐ సంస్థ నియామక పత్రాలను నేరుగా వారి మెయిల్ అకౌంటు పంపడం జరుగుతుందని అన్నారు. కొలువులు సాధించిన వారిని ప్రిన్సిపల్ డాక్టర్ కె మధుసూదన్‌తో పాటు కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ డి. రాజగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు ఎం.వి కృష్ణారెడ్డి, డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, జి.యల్ రమేష్ బాబు, వి.ఆర్.కె ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్ కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ యమ్ శేషకుమార్ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి ఓ ఏడుకొండలు, జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.ఆర్.కె. ప్రసాద్, అర్థశాస్త్ర విభాగాధిపతి జి. రంగయ్య, తెలుగు విభాగాధిపతి డి. వినోద్, స్టాటిస్టిక్స్ విభాగాధిపతి. బి.వి పోలిరెడ్డి పాల్గొన్నారు.

నిఖా వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కంభం : సయ్యద్ అహ్మద్, జైనాబీల కుమారుని నిఖాలో గిద్దలూరు శాసన సభ్యుడు అన్నా వెంకట రాంబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా అహ్మద్ వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని జాల్లపాలెం గ్రామానికి చెందిన ఎగిటి వారి వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొని ఆశీర్వదించారు. వీరితో పాటు మండల నాయకులు బాబా నా గుడి యాదవ్, జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, మండల సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రమణ్యం, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, తాతపూడి సురేష్ బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవి శిబిరాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ

విశాలాంధ్ర-చీమకుర్తి : స్థానిక శాఖ గ్రంథాలయం నందు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిభిరాన్ని శుక్రవారం ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ కే. ఆదిలక్ష్మి సందర్శించారు. శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థిని విద్యార్థులను నేర్చుకుంటున్న కథలను తెలుగు పద్యాలను విద్యార్థుల చేత చెప్పించుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన చూసి అభినందనలు తెలియజేసారు. వేసవి శిక్షణ శిబిరానికి హాజరవుతున్న విద్యార్థుల విద్యార్థులకు అందిస్తున్న దాతల సహకారం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన 44 మంది విద్యార్థులకు పద్యాల పోటీలు క్విజ్ పోటీలను ఉపాధ్యాయులు ఎం.వి నరేంద్ర నిర్వహించడం జరిగింది. గ్రంథ పాలకుడు కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

హనుమాయమ్మది రాజకీయ హత్యే

విశాలాంధ్ర-టంగుటూరు : మండలానికి చెందిన హనుమాయమ్మ హత్య రాజకీయ హత్య అని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. హనుమాయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనిత మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ రాజకీయ హత్యను, కుటుంబ హత్యగా మార్చడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర హోం మంత్రి నేరుగా స్పందించాల్సిన అవసరాన్ని గుర్తించకపోవడం దారుణమన్నారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బాలినేని శ్రీనివాసరెడ్డికి స్వాగతం పలికిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి కనిగిరి ఏఎంసి చైర్మన్ సరితా రెడ్డి భర్త మాజీ జెడ్పిటీసి ప్రసాదరెడ్డిని పరామర్శిం చేందుకు శుక్రవారం కనిగిరికి వచ్చిన సందర్భంగా రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అభిమానులు, హనుమంతుని పాడు మండలం జడ్పిటీసి దద్దాల నారాయణ యాదవ్, వెలిగండ్ల మండలం జడ్పిటీసి గుంటక తిరుపతిరెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి పూల బొకేలను అందించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజా రంజక పాలనను అందిస్తున్న జగన్మోహన్ రెడ్డికి కనిగిరి నియోజకవర్గ ప్రజల తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు మూలే గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ఎంపిటిసి నారాయణ స్వామి, ఫణీంద్రరెడ్డి, చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండేలా పనిచేయాలి

రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : నవరత్న పథకాలను సమర్థంగా అమలు చేయడం ద్వారా ప్రకాశం జిల్లాపు అన్ని రంగాలలో అగ్రగామిగా ఉండేలా అధికారులు పనిచేయాలని రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు దిశా నిర్దేశం చేశారు. నవరత్న కార్యక్రమాల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఏ. నారాయణ మూర్తితో కలిపి శుక్రవారం ఆయన ఒంగోలు వచ్చారు. జిల్లాలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, 8 ప్రాధాన్యతా సూచీల పురోగతిపై కలెక్టరేట్ లోని స్పందన హాలులో జిల్లా స్థాయి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సమీక్షా సమావేశంలో విష్ణు మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలతో నవరత్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానం చేసిందని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నరత్నాలను సమర్థంగా అమలు చేయడం ద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు కూడా మరింత చేరువ కావచ్చని చెప్పారు. జిల్లా అధికారులు ఈ విధంగా పనిచేస్తే జిల్లా ర్యాంకుతోపాటు రాష్ట్ర ర్యాంకు కూడా మెరుగవుతుందని ఆయన అన్నారు. బైజూస్ పాఠాలు, పాఠశాలల్లో నాడు-నేడు, అమ్మఒడి, విద్యాకానుక, వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ వంటి. పథకాలు ప్రవేశ పెట్టడంతోపాటు బాల్య వివాహాలు, పాఠశాలల్లో డ్రాపవుట్లు వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపేలా మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మెరుగైన విద్య, వైద్యం అందించడంతోపాటు పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో 65.3 శాతం మంది చిన్నారులు, బాలింతల్లో రక్తహీనత ఉండేదని, ఈ నాలుగేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల వలన ఇది 53.7 శాతానికి తగ్గి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఏడాది లోపు వయస్సు ఉన్న పిల్లల్లో ఐ.ఎం.ఆర్. రేటు గతంలో వెయ్యిలో 60 మంది. చనిపోయేవారని, నేడు ఈ సంఖ్య 25 తక్కువగా ఉందన్నారు. ప్రసవ సమయంలో తల్లుల మరణాల రేటు ప్రతి లక్ష మందిలో గతంలో 100 ఉంటే నేడు 45 కంటే తక్కువగా ఉందన్నారు.

జీ తెలుగులో మావారు మాస్టారు నూతన సీరియల్ ప్రారంభం

విశాలాంధ్ర - ఒంగోలు: జీ తెలుగు చానల్‌లో జూన్ 12వ తేదీ నుంచి మావారు మాస్టారు అని కొత్త సీరియల్ ముందుకు తీసుకురానున్నామని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్ట్‌లతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ వీక్షకులకు అందించేందుకు సిద్ధమైందన్నారు. సోమవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 07:30 గంటలకు, జూన్ 12 నుంచి ప్రసారం కానున్నదన్నారు. జీ తెలుగు అందిస్తున్న ఈ కొత్త సీరియల్ భార్యాభర్తలు, అత్తాకోడళ్ల బంధానికి సరికొత్త అర్థం చెబుతుందనీ. టీచర్నే పెళ్లి చేసుకోవాలని కలలు కనే శ్రీవిద్య, కొడుకు అందరూ గౌరవించే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాడని సంతోషించే పార్వతి, తల్లి సంతోషం కోసం అబద్ధం చెప్పి వేదన చెందే గణపతి వంటి ప్రధాన పాత్రలతో ఈ కథ ముడిపడి ఉంటుందన్నారు. శ్రీవిద్యగా సంగీత కల్యాణ్ కుమార్ నటిస్తుండగా, పార్వతిగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన, జీ తెలుగు రక్తసంబంధం సీరియల్తో వీక్షకులను అలరించిన ప్రముఖ నటి మీనా కుమారి, గణపతిగా పృథ్వీరాజ్, పాపులర్ నటుడు కౌశిక్ ఓ కీలకపాత్రలో కనిపించనున్నారనీ చెప్పారు.

బదిలీపై వెళుతున్న కార్యదర్శికి సన్మానం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరు గ్రామ కార్యదర్శిగా, ఇన్చార్జి ఈఓఆర్‌డిగా విధులు నిర్వహిస్తూ బదలీపై దర్శి మండలం వీరాయపాలెం వెళుతున్న కార్యదర్శి ప్రసన్న కుమార్‌ను సన్మాన కార్యక్రమం శుక్రవారం సచివాల యం 1 నందు నిర్వహిం చారు. గ్రామ సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ చార్లెస్ సర్జన్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందని, అలాంటి కోవకు చెందిన ప్రసన్న కుమార్ తాళ్లూరులో కార్యదర్శిగా ఉంటూ ఎనలేని సేవ చేశారని ఆయన సేవ మరిచిపోలేనిదని ఆయన అన్నారు. అనంతరం ప్రసన్న కుమార్ దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో వై శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధి కారి బి ప్రసాద్‌రావు, మాజీ జెడ్పిటీసి లోకిరెడ్డి వెంకటేశ్వ రరెడ్డి, మండల సచివాలయ జెసిఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.